
# మడత పంక్తి

బి.పి.కరుణాకర్

కథ

అప్పుడప్పుడు ప్రసన్న ఇంటికి చేరుకునేసరికి రాత్రి పదకొండు అవుతుంటుంది. కొన్నిసార్లు పన్నెండు దాటుతుంది. వీధితలుపు దగ్గరగా వేసి ఉంటుంది. తలుపు తట్టో, కాలింగ్‌బెల్ నొక్కో అతను ఎవరినీ ఇబ్బంది పెట్టనవసరం లేదు. అతని గదిలో హాట్‌పేక్‌లో భోజనం పెట్టి ఉంటుంది. చిన్న శబ్దమయిందంటే తల్లి లేచి కూర్చుని ఆలస్యంగా ఇంటికి చేరుకున్నందుకు పాఠం తీసుకుంటుంది. తల్లిని ఇబ్బంది పెట్టడం అతనికి ఇష్టం లేదు. ఎటువంటి శబ్దం చేయకుండా భోజనం చేసి, మంచినీళ్ల కోసం వంట గదిలోకి వస్తాడు. వంట గదిలో గోడవారగా ఉన్న భోజనాల బల్ల మీద మోచేతులు పెట్టి భూషణం కుర్చీలో కూర్చుని ఉంటాడు. అతని చేతిలో సిగరెట్ వెలుగుతూ ఉంటుంది. భూషణం ప్రసన్న తండ్రి.

అప్పటివరకు ఏదో ఆలోచిస్తూ కూర్చున్న భూషణం వంట గదిలోని దీపం వెలగగానే ఈ లోకంలోకి వచ్చినట్టు కనబడతాడు. బల్ల మీద రెండు సిగరెట్ పేకట్లు, అగ్గిపెట్టె, యాష్‌ట్రే ఉంటుంది. అతను ఉదయం నుండి సాయంత్రం వరకు రెండు మూడు సిగరెట్లకన్నా ఎక్కువ తాగడు. రాత్రి భోజనం చేసి, ఇంట్లో వాళ్లందరూ నిద్ర పోయాక, ఆ కుర్చీలోనే కూర్చుని, చీకట్లో రెండు పేకట్ల సిగరెట్లు తాగుతాడు.



భూషణానికి యాభయి ఎనిమిది సంవత్సరాలుంటాయి. పెద్దమ్మాయిని బాగా చదివించి మంచి సంబంధం చూసి పెళ్లి చేశాడు. రెండోవాడు ప్రసన్న. పి.జి. చేసి బేంకులో ఉద్యోగం చేస్తూ సివిల్స్‌కు తయారవుతున్నాడు. మూడోవాడు మెడిసిన్ రెండో సంవత్సరంలో ఉన్నాడు. భూషణం కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలో పని చేస్తున్నాడు. కంపెనీవాళ్లు తక్కువ ఖరీదుకు స్థలమిస్తే మంచి ఇల్లే కట్టుకున్నాడు. ఏ ఒడిదుడుకులు లేకుండా జీవితాన్ని సజావుగా నెట్టుకొస్తున్నాడు. మెయినటెన్స్ విభాగంలో అతనికి మంచి పేరుంది. నెమ్మదస్తుడు. ఎవరి విషయంలోనూ జోక్యం కలిగించుకోడు.

మంచినీళ్లు తాగడానికి వంట గదిలోకి వచ్చి, "నిద్ర పోలేదేం నాన్నా?" అడిగాడు ప్రసన్న.

"నిద్ర పోవాలి. నిద్ర పోతాను" అన్నాడు భూషణం.

ప్రసన్న ఎంత ఆలస్యంగా వచ్చినా ఎందుకు ఆలస్యమయిందని భూషణం ఎప్పుడూ అడగలేదు. ప్రసన్న సివిల్స్‌కు తయారవుతున్న సంగతి అతనికి తెలుసు. మంచినీళ్లు తాగి ప్రసన్న వెళ్లిపోతోంటే, "బాబ్జీ లయిటార్పేయరా" అన్నాడు. అతనికి దీపం ఉండడం ఇష్టం లేదు. ప్రసన్న లయిటు ఆర్పి తన గదిలోకి వెళ్లిపోయాడు.

నిద్ర పోయేముందు మంచినీళ్లు తాగుదామని ప్రసన్న వంట గదిలోకి వచ్చాడు. తండ్రి కుర్చీలో కూర్చునే ఉన్నాడు. పెదాల మధ్య సిగరెట్ వెలుగుతోంది. గది చీకటిగా ఉంది. మంచినీళ్లు తాగి, "నాన్నా" అన్నాడు.

"చెప్పు బాబ్జీ"

"నిద్ర పోవా?"

"నిద్ర పోతాను" అన్నాడు. భూషణానికి కుర్చీలోంచి లేవబుద్ధి కాలేదు. అలానే కూర్చుని చీకట్లోకి చూస్తూ ఏదో ఆలోచిస్తూ ఉండిపోతాడు.

ప్రసన్న ఉండబట్టలేక అడిగాడు, "ఏమిటింత దీర్ఘంగా ఆలోచిస్తూ ఉంటారు?"

"ఏమీ లేదు" అన్నాడు.

మరోసారి రాత్రి పన్నెండు దాటిన తర్వాత ప్రసన్న వచ్చి చూస్తే తండ్రి ఇంకా అక్కడే కూర్చుని ఉన్నాడు.

"నాన్నా".

"చెప్పు బాబ్జీ".

"పన్నెండు దాటింది".

"అవును. పన్నెండు దాటింది".

"రోజూ ఇంతసేపు మెలకువగా ఉంటే ఆరోగ్యం పాడవుతుంది. నిద్ర పోకూడదూ?"

"నిద్ర పోతాను".

"అది కాదు నాన్నా. గంటల తరబడి ఒక్కడివే ఇలా ఎందుకు కూర్చుంటారు? జరగకూడనిది ఏమయినా జరిగిందా?"

"ఏం జరగలేదు".

"దేని గురించి ఆలోచిస్తుంటారు?"

"ఏం లేదు బాబ్జీ. ఇలా కూర్చుంటే నాకు రెస్టు తీసుకున్నట్టుగా ఉంటుంది. అంతే. అంతకన్నా ఏం లేదు". భూషణం ఎవరితోనూ కోపంగా మాట్లాడడు. పిల్లల మీద అరిచి ఎరగడు. ప్రసన్నకు అర్థంకాని విషయం ఒక్కటే. తండ్రి కూర్చుంది పడక కుర్చీలో కాదు. మడత కుర్చీలో కాదు. చెక్క కుర్చీలో కూర్చున్నాడు. గంటల తరబడి ఆ కుర్చీలో కూర్చుని విశ్రాంతి తీసుకోడానికి అనువుగా ఉండదు. ఏమయి ఉండొచ్చో చాలాసార్లు ఆలోచించాడు. తనకు తెలిసి తండ్రికి ఆర్థిక సమస్యలేమీ లేవు. ఎంతో ఎక్కువ లేకపోయినా తడుముకోవలసినంత బాధ లేదు. ఎవరి నుండి

ఆరోగ్యానికేం లోపం లేదు. ఇంట్లో అందరూ ఆరోగ్యంగానే ఉన్నారు. ఎవరికీ ఎటువంటి సమస్యలు లేవు. ఇవన్నీ కాక మరేమి అయి ఉంటుంది? తన తలిదండ్రుల గురించి ఆలోచిస్తున్నాడా? తండ్రి చిన్నప్పుడే వాళ్లు చనిపోయారు. అన్నతమ్ముళ్లు, అక్కాచెల్లెళ్లు ఎవరూ లేరు. నాన్నను పెంచి, చదివించి, పెద్దచేసిన చిన్నాన్న చనిపోయి అయిదేళ్లు అయింది.

ఏదీ తీసుకోడు. ఎవరికీ బాకీ లేడు. ఆరోగ్యానికేం లోపం లేదు. ఇంట్లో అందరూ ఆరోగ్యంగానే ఉన్నారు. ఎవరికీ ఎటువంటి సమస్యలు లేవు. ఇవన్నీ కాక మరేమి అయి ఉంటుంది? తన తలిదండ్రుల గురించి ఆలోచిస్తున్నాడా? తండ్రి చిన్నప్పుడే వాళ్ళు చనిపోయారు. అన్నతమ్ముళ్లు, అక్కాచెల్లెళ్లు ఎవరూ లేరు. నాన్నను పెంచి, చదివించి, పెద్దచేసిన చిన్నాన్న చనిపోయి అయిదేళ్లు అయింది. ఆయన పిల్లలు కూడా చదువుకుని మంచి ఉద్యోగాల్లో స్థిరపడ్డారు. వాళ్ల గురించి ఆలోచిస్తూ ఉంటాడని తను అనుకోవడం లేదు. వ్యక్తికి ఏ చింత ఉన్నట్టు అనిపించదు. ఏదో పోగొట్టుకున్నట్టూ, దేనికోసమో ఆరాటపడుతున్నట్టు కూడా అవపడదు. ఉదయం నుండి రాత్రి ఇంట్లో భోజనం చేసేవరకు అందరితోనూ బాగానే మెలుగుతాడు. అందరూ భోజనం చేసిన తర్వాతే ఆ కుర్చీలో కూర్చుంటాడు. విశ్రాంతిగా కూర్చున్నట్టుగా అనిపించదు. మానసికంగా నలుగుతున్నట్టుగా అనిపించదు. అందరితో నవ్వుతూ మాట్లాడతాడు. ఆప్యాయంగా పలకరిస్తాడు. కంపెనీలో ఎలక్ట్రీషియన్ అప్రంటీస్ అయి రోజువారీ కూలీగా చేరి అసిస్టెంటు ఫోర్‌మేన్‌గా ఎదిగాడు. జీవితంలో చాలా కష్టపడ్డాడు. పదవీ విరమణ చేసే లోపల మరో ప్రమోషన్ రావొచ్చు. అయిదేళ్ల కింద ఎలా ఉన్నాడో ఇప్పుడూ అలానే ఉన్నాడు. ఎటువంటి మార్పు లేదు. ఆ మాటకొస్తే మునుపటికన్నా బావున్నాడు. ఒక్కటే బాధ. బాధ కూడా కాదు. రుగ్మత కాదు. ఒంటరిగా చీకట్లో కూర్చుని సిగరెట్ తాగుతూ కళ్లార్పకుండా కిటికీ లోంచి శూన్యంలోకి చూస్తూ రాత్రి చాలా సేపటి వరకు మెలకువగానే ఉండిపోతాడు. నాలుగయిదు గంటల్లో తెలవారుతుందనగా మంచం మీదకు చేరుకుని నిద్రకు ఉపక్రమిస్తాడు. ఉదయాన్నే



**కృష్ణ పక్షమిలో కొండ కనబడదు. కాలనీకి అవతల ఇళ్లేమీ లేవు. చెట్లమీంచి గాలి విసురుగా వీస్తుంటుంది. నిశ్శబ్దంగా ఉండే చీకట్లో తండ్రి ఏం చూస్తుంటాడు? గోడ గడియారం కదిలే శబ్దం మటుకు కాలం కదలిక సూచిస్తోంది. వాతావరణం చల్లగా ఉంది. ప్రసన్న లేచి శబ్దం చేయకుండా వంట గదిలోకి వచ్చాడు. భూషణం ఇంకా అక్కడే కూర్చుని చీకట్లోకి చూస్తున్నాడు. చీకటికి అలవాటు పడ్డాక తండ్రి చూస్తున్న దిక్కు వయిపు దృష్టి సారించాడు.**

అందరికంటే ముందే నిద్ర లేస్తాడు.

తండ్రి విశ్రాంతి తీసుకుంటున్నాడంటే తనకు అలా అనిపించడం లేదు. నాన్నకేదో సహాయం చేయాలి. తనెందుకు కోరుకోవడం లేదు? తనకు ఏం కావాలో ఎందుకు చెప్పడం లేదు? చిన్నగా చెప్పొచ్చు. రహస్యం చెప్పినట్టు చెప్పొచ్చు. పెద్దగా అరిచి చెప్పొచ్చు. ఏదో ఒకటి చేస్తే బావుంటుంది. తను పడుతున్న బాధ చెబితే హృదయం తేలిక అవుతుంది కదా? ఎందుకు రాత్రుళ్లు ఒక్కడే కూర్చుంటాడు?

అడగకూడదనుకుంటూనే చివరకు ఒకరోజు తండ్రి ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని, "ఏమిటి నాన్నా మీ సమస్య?" అడిగాడు ప్రసన్న మాటల్లో రవంత విసుగు ధ్వనిస్తూ.

"సమస్యేమీ లేదు, ఏముంటుంది?"

"ఏ సమస్యా లేకపోతే గంటల తరబడి ఈ కుర్చీలో కూర్చుని ఏమాలోచిస్తుంటారు?"

"విశ్రాంతి తీసుకుంటున్నాను. అంతే".

"ఏదో ఆలోచిస్తున్నారు. మీకు అంతలా బాధ కలిగించే విషయం ఏమిటి? మాకు తెలియకుండా మేమేమయినా పొరపాట్లు చేస్తున్నామా?"

"లేదు. చేయడం లేదు. నాకే సమస్యా లేదు. దేని గురించి బాధ పడడం లేదు. ఈ కుర్చీలో ఇలా కూర్చుంటే విశ్రాంతి తీసుకున్నట్టుగా ఉంటుంది. అంతే. నువ్వెళ్లి పడుకో".

"ఇలా కూర్చుని విశ్రాంతి తీసుకుంటున్నప్పుడు మీకు ఎటువంటి ఆలోచనలు రావా?"

"సమస్యలుంటే ఆలోచనలు వస్తాయి".

"మీకు ఎటువంటి ఆలోచనలు వస్తుంటాయి".

"నాకు సమస్యలు లేవు. ఏదో మామూలు ఆలోచనలు. ప్రత్యేకించి ఏమీ ఉండవు".

ప్రసన్న దీర్ఘంగా నిట్టూర్చాడు. తండ్రి దగ్గర నుండి జవాబు రాబట్టడం అంత తేలికయిన విషయంలా అతనికి అనిపించలేదు. జవాబు దొరకదు. వెళ్లి తన గదిలో కూర్చున్నాడు. ఆ వీధిలో తమదే చివరి ఇల్లు. కాలనీ కంచెకవతలంతా ఖాళీ ప్రదేశం. చాలా దూరంలో కొండ ఉంది. కొండ పక్కనే వాగు ఉంది. వర్షాలు బాగా కురిస్తేనేగాని వాగులో నీళ్లు పారవు. కొండ మీదకు మెట్లు లేవు. అప్పుడప్పుడు కుర్రాళ్లు కొండ ఎక్కుతూ ఉంటారు. కొండ మీద మంచినీళ్ల బావి ఉన్నదంటారు. తను కొండ వరకూ వెళ్లాడు. కొండ ఎప్పుడూ ఎక్కలేదు. కృష్ణ పక్షమిలో కొండ కనబడదు. కాలనీకి అవతల ఇళ్లేమీ లేవు. చెట్లమీంచి గాలి విసురుగా వీస్తుంటుంది. నిశ్శబ్దంగా ఉండే చీకట్లో తండ్రి ఏం చూస్తుంటాడు? గోడ గడియారం కదిలే శబ్దం మటుకు కాలం కదలిక సూచిస్తోంది. వాతావరణం చల్లగా ఉంది. ప్రసన్న లేచి శబ్దం చేయకుండా వంట గదిలోకి వచ్చాడు. భూషణం ఇంకా అక్కడే కూర్చుని చీకట్లోకి చూస్తున్నాడు. చీకటికి అలవాటు పడ్డాక తండ్రి చూస్తున్న దిక్కు వయిపు దృష్టి సారించాడు. చిక్కటి చీకటి తప్ప ఏమీ కనిపించడం లేదు. గాలి చిమ్మేసినట్టు నక్షత్రాలు దూరంగా ఉన్నాయి. వీధి దీపపు వెలుతురు ఇంటి కవతలా గాలికి కదులుతోంది. ఇంటి వరకు రావడం లేదు. ప్రసన్న లయిటు స్విచ్ నొక్కాడు.

హఠాత్తుగా లయిటు వెలిగే సరికి భూషణం ఉలిక్కిపడ్డాడు.

"నాన్నా ఇంకా నిద్ర పోలేదా?" అడిగాడు ప్రసన్న.

(మిగతా 27వ పేజీలో)

**ప్రముఖ పత్రికలలో వ్యాసాలు, పత్రికల సంపాదకత్వం బాధ్యతలు, ఇతర బాధ్యతల నిర్వహించిన మీరు నవలా రచయితగా మారడానికి ప్రేరణ ఏమిటి?**

* నాకు చిన్నప్పటి నుంచి రచయిత నవ్వాలన్న కోరిక బలంగా ఉండేది. నాకు నచ్చిన పని చేయాలన్న ప్రోత్సాహం తలిదండ్రుల నుంచి పొందాను. ఇతర సంస్థలకి పని చేసినపుడు నాకు స్వతంత్ర రచనలు చేయడానికి తగిన అవకాశం, సమయం దొరకడం లేదనిపించింది. ఫ్రీలాన్సర్‌గా పని చేసినపుడు కూడా, కాలపరిమితికి డెడ్‌లైన్స్‌కి లోబడి పని చేయాల్సి వచ్చేది. నవలా రచన ఇచ్చే అవరోధం ఇతర రచనలు ఇవ్వవనిపించింది. మొదటి నవలే ఇంత గొప్ప ప్రజాదరణ పొందడం నాకు సంతృప్తికరంగా ఉంది.

**నవలలో కథానాయకుడు అబీర్ గంగూలీ, నిర్ణయాలు తీసుకోవల్సి వచ్చినపుడు సంఘర్షణకు లోనవడం కనిపించింది. వ్యక్తిగతంగా, వృత్తిపరంగా ఒత్తిడికి లోనవుతాడు. సముచిత నిర్ణయం తీసుకోగలిగాడా? కొంత రాజీ పడ్డట్టుగా అనిపించింది.**

* నవల ముందులో చూపించినట్టుగా ఉన్న ప్రవర్తన, పోను పోను మారుతుంది. అబీర్, మునాజ్ ప్రేమలో పడ్డప్పుడు ఆరంభంలో ఉన్న సంశయం చివరలో కనిపించదు.

**మారిన పరిస్థితులకనుగుణంగా రాజీ పడడంలో తప్పు లేదన్న వాదన ఉంది. ఎడిటర్ మహేశ్ చెప్పినట్టుగా మానవీయ కోణంలో వార్తాకథనం రాయడం ఒప్పుకున్న అబీర్, కాబోయే బాస్ 'సంధ్య' సూచన ప్రకారం పోలీసు ఇన్స్‌పెక్టర్‌ని కూడా కథనంలో చేర్చాలనుకోడం అంతరాత్మ ప్రబోధం ప్రకారం నడవక పోవడమే కదా?**




* పరిస్థితుల చేతిలో బందీలవడం అన్నది సహజంగా జరిగే ప్రక్రియ. దానికెవ్వరూ అతీతులు కారు. బలహీనతలు, బలాలు ఉన్న పాత్ర చిత్రణే సహజంగా ఉంటుందని నా అభిప్రాయం. నేల విడిచి సాము చేయలేం కదా!

**అబీర్ గంగూలీ ఫ్లాట్‌లో ఉన్న బల్లితో జరిపిన సంభాషణలు ఆసక్తికరంగా ఉన్నాయి. బల్లి పాత్రను సృష్టించాలన్న ఆలోచన ఎలా వచ్చింది?**

* నవలలో హాస్యాన్ని పండించడానికి చేసిన ప్రయత్నం అది. కథానాయకుడికి విదూషక మిత్రులుండడం పాఠకులు అనేకసార్లు చూసే ఉంటారు. కాబట్టి, కొత్తగా బల్లి మాటాడినట్టుగా చూపించాను. అనేక మందికి ఈ అయిడియా నచ్చింది.

**అందువల్లనే ముఖచిత్రంలో బల్లి ఉందంటారా?**

* ఈ పుస్తకం కవర్‌పేజీ అలా ఉండాలన్న అంశం మీద పోటీ నిర్వహించాం. అనేక మంది పాల్గొన్న ఈ పోటీలో విజేత చిత్రమే ముఖ చిత్రమైంది.

**ఎవరైనా మాట్లాడుతున్నపుడు బల్లి కూస్తే నిజమవుతుందంటారు. బల్లి మాటలు కొంత అసూయా ప్రేరితమైనప్పటికి, పాఠకులకి నవల ముగింపు ఎలా ఉంటుందో సూచించాయంటారా?**

* బల్లి మీద నా అవగాహన పెంచినందుకు ధన్యవాదాలు. ఈ నవల ముగింపు రెండు మూడు రకాలుగా చేయవచ్చునన్న భావం చివరి పేజీలలో ఉంది. రచయిత ముగింపుని కచ్చితంగా చెప్పడంకన్నా సూచనప్రాయంగా తెలియచేయాలన్నది నా ఉద్దేశం. నవల చదివినవారు వేరు, వేరు ముగింపులని ఊహించడం నాకు సంతృప్తినిచ్చింది.

**మొదటి నవలతోనే అపూర్వ పాఠకాదరణ పొందిన మీ కలం నుంచి అనేక నవలల వస్తాయని ఆశిస్తున్నాను.**

* థ్యాంక్యూ. రెండో నవల రాయడం ప్రారంభించాను. పూర్తవగానే మీకు తెలియచేస్తాను.

ఇంటర్వ్యూ: పాలంకి సత్యనారాయణ, టంకశాల అశోక్

ఫొటోలు: అనుమల్ల గంగాధర్

# మడత పంక్తి

(17వ పేజీ తరువాయి)

"నిద్ర పోదామనుకుంటున్నాను".

"ఒంటి గంట దాటింది".

"అబ్బో. చాలా అయింది".

"రేపు కంపెనీకి వెళ్లడం లేదా?"

"వెళ్లాలి. లయిటార్పేయి".

"మంచినీళ్లు తాగుదామని వచ్చాను. లయిటంటే భయమా?"

"భయం కాదు. ఇష్టం లేదు".

"లయిటుంటే ఏమయింది?"

"ఎందుకో నాకు ఇష్టమనిపించదు".

ప్రసన్న లయిటు ఆర్పేశాడు. నీళ్లు తాగుతూ తండ్రికి వెలుగంటే ఎందుకు ఇష్టం లేదు? ప్రశ్నించుకున్నాడు.

"ఇంత రాత్రి వరకు ఎందుకు మెలకువగా ఉంటారు?" అడిగాడు.

"నిద్ర పోతాను. వెళ్తాను. కొద్దిసేపు చీకట్లో కూర్చుంటే నాకు బావుంటుంది. లయిట్లంటే నాకు ఇష్టం లేదు. నా చిన్నతనంలో నేను లయిట్ల మధ్య పెరగలేదు. కిరసనాయిలు దీపపు వెలుగులో చదువుకున్నాం. కొన్నిసార్లు కిరసనాయిలు దొరికేది కాదు. చాలా ఇబ్బందిగా ఉండేది. రాత్రుళ్లు ఇంట్లో దీపం లేకుండా గడిపిన రోజులు చాలా ఉన్నాయి. రేషన్ షాపులకు కిరసనాయిలు రాదని కాదు. మా వరకు వచ్చేది కాదు. అదంతే" అన్నాడు. భూషణం మాటల్లో బాధ ధ్వనించలేదు. మామూలుగా ఉంది. కొద్దిసేపు ఆగి, "అన్నీ అందరికీ అందనివ్వరు. లయిటుంటే నాకే ఆలోచన తట్టదు" అన్నాడు.

"చీకట్లో కూర్చుని ఏమాలోచిస్తూ ఉంటారు?"

"ఏం లేదు. ప్రత్యేకంగా ఏమీ ఉండదు" అంటున్నప్పుడు భూషణం స్వరం ఎక్కడినుండో, ఎన్నేళ్లో వెనక్కి వెళ్లినట్లుగా అనిపించింది. తన మీద తను జాలి పడడం మానేసి చాలా సంవత్సరాలు గడిచాయి.

సహాయం చేస్తానని నమ్మబలికించిన అప్పటి సబ్ ఇన్స్పెక్టరు ఎదిగి డి.ఎస్.పి. అయ్యాడు. రెండు మూడేళ్లలో పదవీ విరమణ చేస్తాడనగా కూంబింగ్‌లో చనిపోయాడు. వాటాల దగ్గర తేడాలు వచ్చి అన్నలే లేపేశారో, పోలీసులే చంపేశారో తెలియదు. అవతలి వయిపు నుండి డబ్బులు తీసుకుని ముంచేసిన పబ్లిక్ ప్రాసిక్యూటరు ఒకసారేమో శాసనసభకు ఎన్నికయ్యాడు. ఆ తర్వాత ఎదురు డబ్బులిచ్చి పార్టీలు మారాడు. ఉన్నదంతా ఊడ్చుకుపోయింది. ముష్టి ఎత్తుకుని బతుకుతున్నాడని ఎవరో అన్నారు. నిజమే అయి ఉంటుంది. కేసును తొక్కిపెట్టిన జడ్జి జిల్లా స్థాయి నుండి హైకోర్టుకు ఎదిగి అటునుండటు సుప్రీంకోర్టుకు ఎగబాకి ఫండ్స్ కేసులో ఇరుక్కుని పదవీ విరమణ చేశాడు. తవ్వితే చాలా దొరుకుతాయి.

అవును. తనేం ఆలోచిస్తున్నాడు? పెట్టెలోంచి సిగరెట్ తీసి వెలిగించాడు. కాలుతున్న అగ్గిపుల్లను సిగరెట్ పొగతో ఆర్పాడు. ఆరిపోయిన అగ్గిపుల్లను చేత్తో పట్టుకున్నాడు. యాష్‌ట్రే నిండిపోయి ఉంది. అగ్గిపుల్లకు కూడా చోటులేదు. రెండు టిన్నుల కిరసనాయిలు. ఒక్క అగ్గిపుల్ల. అమ్మ ఆర్తనాదం తనకింకా వినిపిస్తోంది. కాలిపోతున్న దృశ్యం చీకట్లోకి చూసినప్పుడల్లా కనిపిస్తూ ఉంటుంది. అంతే. అంతకన్నా ప్రత్యేకంగా ఏమీ లేదు. ఎలా మర్చిపోవడం?